www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 26, ఆగస్ట్ 2024 | పేజీలు: 04

## అచ్చంపేటలో ఘనంగా తీజ్ ఉత్సవాలు



వివరాలు 02లో..

# ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే బాలరాజు వర్గీయుల మధ్య ఘర్షణ



## గిరిజనుల తీజ్ ఉత్సవాల్లో స్వల్ప ఉద్రిక్తత

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)–చారగొండ వెంకటేష్ ఆగస్టు 25:

గిరిజనుల తీజ్ (మొలకల) పండగ ఉత్సవాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వర్గీల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజనులు పెద్ద ఎత్తున ప్రతి ఏటా నిర్వహించుకునే తీజ్ ఉత్సవాలు ఆదివారం రోజు ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే మిగతా 2లో..



# ఎస్బీఐ బ్యాంకులో షార్ట్ సర్క్యూట్

## మంటల్లో కాలి బూడిదైన రెండు కంప్యూటర్లు




తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–ఆగస్టు 25:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) బ్యాంకులో రెండు కంప్యూటర్లలో సర్క్యూట్ వలన స్వల్ప మంటలు చెలరేగాయి. బ్యాంక్ మొత్తం పొగతో కమ్ముకు పోయిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంక్ సిబ్బంది తెలిపిన కథనం ప్రకారం.. ఆదివారం బ్యాంక్‌కి సెలవు కాబట్టి బ్యాంక్ సిబ్బంది, బ్యాంక్‌కు కావలసిన పనులు చేస్తుండగా.. పైన ప్రస్తుతం బ్యాంక్‌లో ఒక్క కంప్యూటర్‌లో చిన్నగా పొగ రావడం మొదలై దానితో మరో కంప్యూటర్ మంటలు చెలరేగాయి. దీంతో బ్యాంక్ నుంచి భారీగా పొగ రావడంతో అప్రమత్తమైన సిబ్బంది పోలీసులను మిగతా 2లో..







# అచ్చంపేటలో ఘనంగా తీజ్ ఉత్సవాలు



- ప్రతి ఏటా గిరిజన సంప్రదాయానికి ప్రాతికే ఈ తీజ్ ఉత్సవాలు
- తీజ్ ఉత్సవాల, సంబరాలను తిలకించేందుకు వచ్చిన వేలాది మంది ప్రజలు
- గిరిజనుల ఆట పాటలతో చిందేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారగొండ వెంకటేష్ ఆగస్టు 25:**

ప్రతి ఏటా గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయంగా తీజ్ పండగ ఉత్సవాలను నియోజకవర్గ గిరిజనులంతా ఏకతాటికి వచ్చి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆదివారం అచ్చంపేట గిరిజన భవనంలో తిజ్ ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గిరిజనుల పండగ తీజ్ ఉత్సవాలు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని గిరిజన భవనంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా ఆదివారం నిర్వహించారు. కులదేవతకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయం నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా పాల్గొని మాట్లాడుతూ.. బంజార సభ్యులందరికీ తీజ్ పండగ ముగింపు ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ వేడుకల్లో సాంప్రదాయ గిరిజన దుస్తులతో మహిళలతో కలిసి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆడి పాడి గిరిజనులతో చిందేశారు. తీజ్ పండుగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు అచ్చంపేట నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ప్రధాన రహదారి లో ట్రాఫిక్ జామ్ తలెత్తింది. తీజ్ ఉత్సవాల సందర్భంగా అచ్చంపేట పట్టణంలో పెద్ద ఎత్తున పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గిరిజనుల పెద్దలు, గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, కుల పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, పట్టణ ప్రజలు వేలాదిగా ఉత్సవాలు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అచ్చంపేట పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- తోటి విద్యార్థికి రూ.లక్ష ఆర్థిక సహాయంగా అందించిన స్నేహితుడు రాజు
- తీపి జ్ఞాపకాలను స్మరించుకుని ఆనంద డోలికల్లో 1998-99 పూర్వ విద్యార్థులు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారగొండ వెంకటేష్ ఆగస్టు 25:**

అచ్చంపేట పట్టణంలోని శ్రీ వాణి విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన1998 - 99 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో బీకేఆర్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. గత 25 సంవత్సరాల తర్వాత బాల్యమిత్రులు ఒకచోట కలుసుకోవడం పట్ల ప్రతి ఒక్కరు ఆనంద డోలికలు ఉనికి తేలారు. చిన్ననాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకుని ఆటపాటలతో సందడి వాతావరణం చేశారు. ఈ సందర్భంగా ఆనాటి బాల్య మిత్రులుగా ఉన్న తోటి గురువులకు పాదాభివందనం చేస్తూ.. ఘనంగా సన్మానించారు. తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితురాలు మాధవి నేటికీ పేదరికంలో ఇబ్బందులు ఉండడం పట్ల స్నేహితుడు యస్. రాజు తన ఆర్థిక స్థితిగతులను చూసి రూ. లక్ష ఆర్థిక సాయంగా అందించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. అదేవిధంగా శ్రీవాణి హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం మరో రూ.1లక్ష విరాళం అందజేశాడు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబ్రహ్మం, విద్యాసాగర్, రజాక్, మనోహర్ రెడ్డి, నరసింహారెడ్డి, అశోక్, జహంగీర్, రామస్వామి, రాధా రాణి, వెంకటేష్, మల్లయ్యలతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.









# ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే బాలరాజు వర్గీయుల మధ్య ఘర్షణ

(మొదటిపేజీ తరువాయి..)

డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఉత్సవాలకు హాజరు కావడం జరిగింది. ఈ మొలకల పండుగ ఉత్సవాల్లో ఎమ్మెల్యేకు గిరిజన నేతలు ఘన స్వాగతం పలికి ఉత్సవాల్లో పాల్గొనేందుకు గిరిజన నాయకులు ఎమ్మెల్యేలు భుజాలపైన ఎత్తుకొని డాన్సులు వేస్తూ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. తధానంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఈ ఉత్సవాలకు రావడం పట్ల బాలరాజు అభిమానులు, పార్టీ నాయకులు కూడా తమ భుజాలపై ఎత్తుకొని సంబరాలు అంటే విధంగా చిందులు వేస్తూ, కేరింతలు కొడుతూ ఊరేగింపుగా తీసుకువెళుతుండడంతో కాంగ్రెస్ బీఆర్ఎస్ ఒరిగేల మధ్య ఉద్రిక్తత నెలకొంది. స్వల్ప ఘర్షణకు తావివ్వడంతో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఇరుపార్టీల నాయకులను చదరగొట్టి ఘర్షణ వాతావరణం నుండి ప్రశాంత వాతావరణ తీసుకురావడానికి పోలీసులు అనేక ప్రయత్నాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్థానిక ఎమ్మెల్యే, ఎస్పై పై తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. ఇక ముందు మీ ఆటలు సాగవని చెప్పకనే చెప్పాడు. మళ్లీ యధావిధిగా గిరిజన తీజ్ ఉత్సవాలు కొనసాగాయి.



# ఎస్‌బీఐ బ్యాంకులో షార్ట్ సర్క్యూట్

(మొదటిపేజీ తరువాయి..)

సంప్రదించగా వెంటనే పోలీసులు వచ్చి మంటలు ఆర్పేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని పలు సూచనలను చేశారు. ఈ మంటలలో కొన్ని ఫైల్స్, కంప్లైట్స్ బాక్స్, రెండు కంప్యూటర్లు, కొంత మేరకు ఫర్నిచర్ దగ్ధమైందని బ్యాంకు సిబ్బంది తెలిపారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థి గాజుల చైతన్యశ్రీ కి మున్నూరు కాపు అవార్డుతో ఘన సన్మానం

## సీనియర్ జర్నలిస్ట్ మున్నూరు చందు లాయర్ సంగీత ల కుమార్తె చైతన్యశ్రీ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 25:**

విద్యార్థులను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర మునూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు ఆధ్వర్యంలో పదవ తరగతిలో మెరిట్ స్టూడెంట్స్ కు అవార్డ్స్ తో పాటు నగదు బహుమతి అందజేశారు. సికింద్రాబాద్ సీతాఫల్మండి కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మున్నూరు చందు లాయర్ సంగీత ల కుమార్తె చైతన్యశ్రీ పదవ తరగతిలో మెరిట్ మార్క్ సాధించినందుకు, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డ్ లో విద్యార్థిని గాజుల చైతన్యశ్రీ కి గోల్డ్ మెడల్ తో పాటు చెక్కును అందజేశారు.



ఈ సందర్భంగా చైతన్య శ్రీ తండ్రి మున్నూరు చందు మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టి మున్నూరు కాపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు బోర్డు నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కుస్తీ పోటీలలో కంటోన్మెంట్ క్రీడాకారుడు ప్రతిభ

## క్రీడాకారులకు చేయూత: మాజీ బోర్డు ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 25:**

కంటోన్మెంట్ ప్రాంతంలో క్రీడాకారులకు సహకారం అందించేందుకు తమ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, కంటోన్మెంట్ స్పోర్ట్స్ చైర్మన్ జంపన ప్రతాప్ పేర్కొన్నారు. ఇటీవల నగరంలోని దూల్ పేట స్టేడియంలో జరిగిన కుస్తీ పోటీల్లో కంటోన్మెంట్ కు చెందిన సాయి రాజేష్ యాదవ్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పథకం సాధించాడు. ఆయనను ఆదివారం కంటోన్మెంట్ లోని బోయిన్ పల్లి క్రీడామైదానంలో జంపన ప్రతాప్ ఇతర ప్రతినిధులతో కలిసి సన్మానించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో అనేకమంది క్రీడాకారులు వివిధ క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని అలాంటి వారి అందరికీ క్రీడల్లో రాణించేందుకు అవసరమైన ఆర్థిక సహకారంతో పాటు ఇతర సదుపాయాలను కల్పిస్తున్నామని, జంపన ప్రతాప్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుస్తీ కోచ్ సాయిబాబా యాదవ్, స్థానిక నేతలు ముప్పిడి మధుకర్, రాజు యాదవ్, ముఖేష్ యాదవ్, ఓం ప్రకాష్ యాదవ్, కుమార్, హరి, సురేష్, విఠల్ యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీ అభివృద్ధి

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 25**

బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో తొర్రూరు మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి దయాకర్ రావు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి మున్సిపాలిటీని అన్ని విధాలు అభివృద్ధి చేశాడని, గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో మాజీ మంత్రి దయాకర్ రావు పనులకు శంకుస్థాపన చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మళ్లీ శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన అమృత్ స్కీంను పనులు ప్రారంభమైతే మళ్లీ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ సిడిఎఫ్ కింద రూ. 25 లక్షలు మంజూరి అయితే ఆ పనులు ఎక్కడ ప్రారంభం కాలేదని విమర్శించారు. మున్సిపాలిటీలో డెంగ్యూ జ్వరాలు మున్సిపాలిటీలో డెంగ్యూ జ్వరాలతో చనిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమ్మనేని శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, నాయకులు రాయిశెట్టి వెంకన్న,కర్నే నాగరాజు,పేర్ల జంపన్న, భూసాని ఉప్పలయ్య, రమేష్ నాయక్, మణిరాజ్, గుంజి రవి, మాలిక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం సోదరుడు



## -చిన్ననాటి మిత్రులు, అభిమానులతో సందడి చేసిన తిరుపతిరెడ్డి.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ చంద్ర కుమారుడి వివాహ రిసెప్షన్ ఆదివారం తన నివాసంలో అత్యంత సన్నిహితులు, అభిమానులు, బంధుమిత్రులతో నిరాడంబరంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డితో పాటు స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తిరుపతి రెడ్డి ప్రాథమిక విద్య వనపర్తిలో కొనసాగడంతో తన చిన్ననాటి మిత్రులు, అభిమానులు ఆయనను కలిసేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా వారందరినీ ఆత్మీయంగా పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆయన సోదరుడు తెలంగాణకు ముఖ్యమంత్రి కావడంతో





తిరుపతి రెడ్డిని కలిసేందుకు చాలామంది పోటీపడి ఫోటోలు దిగి సోషల్ మీడియా వేదికగా వైరల్ చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, రఘువీర్ రెడ్డి, జక్కుల రాములు యాదవ్, వంశీ, శివకుమార్ రెడ్డి, యాపర్ల రామ్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం చారి, లక్ష్మారెడ్డి, ఎలక్ట్రికల్ వెంకట్, గోనూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఫోకస్ న్యూస్, కొంపల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 25:**




శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నారాయణ సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి ఈ కిడ్జ్ ఆర్.ఎన్.ఓ హెడ్ స్రవంతి, సాఫ్ట్ స్కిల్ ఆర్.ఎన్.డి వేదావతి, ఏ.జీ.ఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ భార్గవి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్ రాక్స్ స్టూడెంట్స్, రేడియో స్టేషన్ ఈ కిడ్జ్, ద్వారా, బాల బాలికలు కృష్ణ మరియు గోపిక వేషధారణలో అందరిని ఎంతో ఉత్తేజపరిచారు. శ్రీకృష్ణ జన్మాష్టమి గురించి జీవిత చరిత్రతో పాటు విద్యార్థులు డాన్స్ చేసి అందరిని ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో గంగాధర్, ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ అంబిక, ఈ కిడ్జ్ టీచర్స్, విద్యార్థిని తల్లిదండ్రులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.